# శ్రీ కృష్ణాయణం

వెన్నెలకంటి ప్రకాశం

ఎమెస్కో

# శ్రీ కృష్ణాయణం

## 1

పురాణాలు నాటి గాథలు
మన పూర్వుల మూల కథలు
మార్పులు, చేర్పులు ఏవైనా కానీ
మనదీ, వారిదీ ఎవరిదైనా కానీ
పుక్కిటి పురాణాలను కొట్టివేయొద్దు
మన ఆలోచనలకు భిన్నంగా ఉన్నాయని
మన కాలానికి అనుకూలంగా లేవని
నమ్మశక్యం కావని వదిలేయొద్దు
వాటిలో ఉన్నది సనాతన ధర్మం
పనికి వస్తుందది ఇచ్చే చైతన్యం

## 2

అందరం చైతన్య మూర్తులమే కొందరే దివ్యమూర్తులు
ఆ దివ్యమూర్తులే అవతారమూర్తులు వాళ్ళు కారణ జన్మలు
యదువంశశాఖ అది వృష్ణివంశ మంటారు దాన్ని
అది ద్వాపరయుగం ఉదయించారిద్దరు అవతార పురుషులు
వారే బలరామకృష్ణులు పాడి పంటలకు అధిదేవతలు
కర్మమార్గం, ధ్యానమార్గానికి దారి చూపించారు
శ్రీకృష్ణుడు గోవర్ధనగిరిని ఎత్తిపెంచాడు
ప్రేమ మార్గపు ఔన్నత్యం తెలియజెప్పాడు